

T/TG/2025/1001/6866/1155

తెలుగు కే న్యూస్

తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 ఆదివారం 08 జూన్ 2026 పేజీలు:04 వెల:02

విద్యార్థుల భద్రతకు భరోసా ఏది.....
మోడల్ స్కూల్ ప్రక్షాళన తప్పనిసరి

..... వరుస ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవాలి.. ఎస్ఎఫ్ఐ నాయకుడు బొమ్మిడి సాయి కృష్ణ



బెజ్జంకి తెలుగు కే న్యూస్ నవంబర్ 7
బెజ్జంకి మోడల్ స్కూల్‌లో విద్యార్థినులు గన్నేరు పువ్వు తిన్న ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ బెజ్జంకి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకుడు బొమ్మిడి సాయి కృష్ణ మాట్లాడుతూ.. మోడల్ స్కూల్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలకు పాఠశాల సిబ్బంది మధ్య నెలకొన్న విభేదాలే కారణమని ఆరోపించారు.
సిబ్బంది రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని విమర్శించారు. ప్రస్తుత సిబ్బందిని తొలగించి, నూతన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. మండల విద్యాధికారి సైతం పాఠశాలలో జరుగుతున్న వరుస ఘటనలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు భద్రతతో కూడిన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు

పాకాల చెల్మారెడ్డి ప్రథమ వర్ధంతికి
బోయినపల్లి వినోద్ కుమార్,
రసమయి బాలకిషన్ హాజరు..
చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు.

బెజ్జంకి తెలుగు కే న్యూస్ నవంబర్ 7 బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి తండ్రి పాకాల చెల్మారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు హాజరై చెల్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నియోజకవర్గ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, మాజీ ఎంపీపీ చింతలపల్లి రవీందర్ రెడ్డి, సర్పంచులు బొల్లం శ్రీధర్ పెద్దన్న, ఎర్రవెల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.



ఎల్‌నినోతో
కరువు ముప్పు లేదు: శ్రీధర్‌బాబు

తెలంగాణలో మాత్రమే కాకుండా ఎల్‌నినో (ఙశ్రీ చీఅశీ) ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని రాష్ట్ర మంత్రి డీట శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. హకీంపేటలో ఘనంగా ఏర్పాటు చేసిన అగ్రి ఎక్స్‌పో (ూస్త్రతీఱ ఱుఱఱూశీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాతావరణ మార్పుల కారణంగానే వ్యవసాయ రంగంలో ఈ ఇబ్బందులు తలెత్తాయని తెలిపారు.



బీఆర్ఎస్ నేతల తీరుపై మంత్రి ఫైర్
సహజ సిద్ధంగా ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితులను కూడా రాజకీయం చేస్తూ, బీఆర్ఎస్ (దీ=ూా) నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాష్ట్రంలో కరువు పరిస్థితులపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట???న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దివ్యాంగుల సాధికారత కృషికి రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు
దరఖాస్తుల స్వీకరణ :
జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ :

మంచిర్యాల నవంబర్ 7, సత్యం స్టాఫ్ రిపోర్టర్ (ఇంద్రప్రభ న్యూస్) : దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాల కొరకు అధికారిక వెబ్‌సైట్ ్ట్రజూం://ఎవజూఎంఽస్త్రజూ్.వశ్రీఖఅస్త్రుఱుఖ.స్త్రశీజ.అఅ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

నిన్న గుండెపోటుతో హఠాన్మరణం..
నేడు ఫలితాల్లో ఘన విజయం



ఊరంతా గెలుపు సంబరాలు చేసుకోవాల్సిన వేళ ఆ గ్రామంలో గుండెలు పగిలే రోదనలు మిగిలాయి. ప్రజలకు సేవ చేయాలన్న ఆశయంతో ఎన్నికల బరిలోకి దిగిన ఒక యువ మాతృమూర్తి, ప్రజల గుండెల్లో గెలిచినా ఆ విజయాన్ని కళ్లారా చూడకుండానే కన్నుమూశారు.
తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం ధుమంతునిగూడెంలో జరిగిన ఈ దారుణ ఘటన స్థానిక ప్రజలను, రాజకీయ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.
జనసేన అభ్యర్థిగా ఇంటింటికీ తిరిగి..
ధుమంతునిగూడెం ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా గారపాటి దివ్య (28) పోటీ చేశారు. ప్రచారంలో అత్యంత చురుగ్గా పాల్గొంటూ, గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆమెలోని ఉత్సాహాన్ని, నిస్వార్థ సేవా గుణాన్ని గుర్తించిన గ్రామస్థులు దివ్యకు ఏకపక్షంగా మద్దతు తెలిపారు.
ఐదేళ్ల బాబు, 3 నెలల పసికందు
దివ్యది ప్రేమ వివాహం. ఆమెకు ఐదేళ్ల బాబుతో పాటు కేవలం 3 నెలల వయసున్న మరో పసిపాప ఉన్నారు. తల్లి వెచ్చని స్పర్శ, ఆప్యాయత తెలియాల్సిన వయసులోనే ఆ పసికందులు అమ్మను కోల్పోవడం చూసి స్థానికులు తట్టుకోలేకపోతున్నారు.
28 ఏళ్ల చిన్న వయసులోనే మంచి భవిష్యత్తు ఉన్న నాయకురాలు మృతి చెందడంపై జనసేన శ్రేణులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

రాప్తాడు పాఠశాల ఘటనపై
మానవ హక్కుల కమిషన్ సీరియస్

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా రాప్తాడు జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. పాఠశాల తరగతి గదిలోకి ఓ యువకుడు ఎలక్ట్రిక్ రంపంతో చొరబడి బాలికపై దాడికి పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ూఽ=జ) సుమోటోగా కేసు నమోదు చేసింది. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సమగ్ర విచారణ జరిపి నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)లకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి ఈ ఆదేశాలు ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ వార్తలు
అనంతపురం జిల్లా రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలిక స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. రోజువారీ తరగతుల్లో భాగంగా ఉదయం పాఠశాలలోని తరగతి గదిలో ఉన్న సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. బాలికకు వరుసకు బాబాయ్ అయ్యే హేమంత్ అనే యువకుడు ఒక్కసారిగా ఎలక్ట్రిక్ రంపంతో తరగతి గదిలోకి ప్రవేశించాడు. అనంతరం బాలికపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఆకస్మిక పరిణామంతో తరగతి గదిలోని విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థంకాక కొందరు కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. ఈ దాడిలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. పాఠశాల ఆవరణలోనే ఇలాంటి ఘటన జరగడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థిలో విరుచుకుపడ్డారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఒకప్పుడు 2014లో దాదాపు రూ.1,450 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని, ప్రస్తుత ప్రభుత్వం ఏకంగా రూ.6,825 కోట్లకు పెంచేసిందని మండిపడ్డారు. రైతులకు ఇప్పటివరకు ఎలాంటి సాగునీరు అందకముందే, కేవలం ప్రాజెక్టుల అంచనాలు పెంచి రాష్ట్ర సంపదను పగటిపూటే దోచుకుంటున్నారని ఆరోపించారు.
మంత్రి పొంగులేటి కంపెనీకి అనుచిత లబ్ధి -- టెండర్లలో అవకతవకలు
ఈ టెండర్ల ప్రక్రియ పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా సాగిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి ప్రత్యక్షంగా లబ్ధి చేకూర్చేలా టెండర్ల ప్రక్రియను నిర్వహించారని విమర్శించారు. ఈ టెండర్లలో మంత్రి కంపెనీ మాత్రమే ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా సంస్థలన్నీ కేవలం నామమాత్రపు పోటీదారులుగానే వ్యవహరించాయని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకతను గాలికొదిలి తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన విధానంగా మారిందని దుయ్యబట్టారు.ఎగ్జిక్యూటివ్ చూడండి
ఈ మొత్తం వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యంగా రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ వంటి పదాలు కూడా ఈ ప్రభుత్వ దోపిడీ ముందు చాలా చిన్నవిగా కనిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ భారీ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా సరికొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అంటూ ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమాన్ని, ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించి, కేవలం కాంట్రాక్టులు మరియు అంచనాల పెంపు పేరుతో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపు..
భూధార్ నంబర్



రాష్ట్రంలోని ప్రతి భూమికి ఆధార్ కార్డు తరహాలో ప్రత్యేకంగా 'భూధార్' (దీష్ట్రబఎష్ట్రుతీ) నంబర్‌ను కేటాయించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ ప్రత్యేక నంబర్‌తో పాటు ప్రతి భూమికి సంబంధించిన స్పష్టమైన మ్యాప్ కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. గతం లో అమలైన ధరణి పోర్టల్ ద్వారా పెద్దఎత్తున భూ దోపిడీ జరిగిందని ఆరోపించిన మంత్రి, దానికి పూర్తిగా భిన్నంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 'భూ భారతి' సంస్కరణలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.
నందిగామలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
రంగారెడ్డి జిల్లాలోని నందిగామ మండలంలో కొత్తగా నిర్మించిన ఎంపీడీవో (వీూఱా) కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా, అదే ప్రాంతంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన తహశీల్దార్ (వీ=ా) కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పాలన సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.

ధరణి భూ రికార్డుల అక్రమాలపై
సీఐడీ భారీ ఆపరేషన్.. 9 మంది అరెస్ట్!

తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణకు సంబంధించిన ధరణి పోర్టల్ అక్రమాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. భూముల యాజమాన్య హక్కులను అక్రమంగా మార్చడం, ప్రభుత్వ భూముల రికార్డుల్లో అవకతవకలకు పాల్పడటం వంటి ఆరోపణలపై క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసిన అధికారులు, తాజాగా మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య తొమ్మిదికి చేరింది. ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాల వెనుక ఎవరున్నారు? భూముల రికార్డులను మార్చేందుకు ఎలాంటి పద్ధతులు ఉపయోగించారు? ఈ వ్యవహారంలో ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల పాత్ర ఎంతవరకు ఉంది? అనే కోణాల్లో సీఐడీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ధరణి భూ రికార్డుల అక్రమాల గుట్టు విప్పేందుకు సీఐడీ అధికారులు రెండు రోజుల పాటు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఇందుకోసం మొత్తం 15 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, గజ్వేల్ తదితర ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ధరణి పోర్టల్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన ఆపరేటర్లు, డేటా ఎంట్రీ సిబ్బందిని విచారించారు.

బొత్స కుమార్తె ఓటమి



ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలకు తెరతీశాయి. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతల కుటుంబ సభ్యులు ఓటమి పాలవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష బొండపల్లి జడ్పీటీసీ స్థానంలో పరాజయం పాలయ్యారు. విజయనగరం జిల్లా బొండపల్లి జడ్పీటీసీ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమెపై టీడీపీ అభ్యర్థి నీరజ ఘన విజయం సాధించారు. 5 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో నీరజ గెలుపొందడం టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. బొత్స కుటుంబానికి రాజకీయంగా పట్టున్న ప్రాంతంలో ఆయన కుమార్తె ఓటమి చెందడం వైసీపీకి గట్టి ఎదురుదెబ్బగా మారింది.
కొయ్యూరులోనూ వైసీపీకి నిరాశ.. టీడీపీ అభ్యర్థి విజయం
మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొయ్యూరు జడ్పీటీసీ ఎన్నికల్లోనూ వైసీపీకి నిరాశ ఎదురైంది. మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగగా, ఆమె ఓటమి పాలయ్యారు. టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ కుమార్తె హిమబిందు 1,000కుపైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వరుసగా రెండు కీలక జడ్పీటీసీ స్థానాల్లో వైసీపీ నేతల కుటుంబ సభ్యులు ఓటమి చెందడం ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఫలితాలు టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, వైసీపీ నాయకత్వానికి మాత్రం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితిని తీసుకొచ్చాయి. స్థానిక రాజకీయ సమీకరణాలు, ప్రజల తీర్పు రాబోయే రోజుల్లో ఆయా నియోజకవర్గాల రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

పరిషత్ ఎన్నికల్లో
భారీ మెజార్టీలతో
గెలిచిన అభ్యర్థులు వీళ్లే

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన పరిషత్ (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఉపఎన్నికల ఫలితాల్లో పలువురు అభ్యర్థులు భారీ మెజార్టీలతో విజయాలు సాధించి రికార్డులు సృష్టించారు. ప్రత్యర్థులకు కనీస పోటీ కూడా ఇవ్వకుండా వేల ఓట్ల ఆధిక్యంతో అభ్యర్థులు జయభేరి మోగించారు. క్రోసూరులో 30 వేలకు పైగా మెజార్టీతో జనసేన చారిత్రాత్మక గెలుపు
ఈ ఎన్నికల ఫలితాల్లో పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో జనసేన పార్టీ అభ్యర్థి పమిడిపాటి శ్రీనివాసరావు చారిత్రాత్మక విజయం సాధించారు. ఆయన ఏకంగా 30,273 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగానే అత్యధిక మెజార్టీ సాధించిన అభ్యర్థిగా సరికొత్త రికార్డు సృష్టించారు. క్రోసూరు మండలంలో పోలైన మొత్తం 38 వేల ఓట్లలో సింహభాగం ఓట్లు ఆయనకే దక్కడం విశేషం.
వివిధ జిల్లాల్లో నమోదైన భారీ విజయాల వివరాలు
రాష్ట్రంలోని పలు మండలాల్లో విజయం సాధించిన అభ్యర్థులు, వారి మెజార్టీల వివరాలు:
మాచవరం (పల్నాడు జిల్లా): టీడీపీ అభ్యర్థి కత్తి సరోజిని 22,882 ఓట్ల స్పష్టమైన ఆధిక్యంతో తన సమీప వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దొండేటి వెంకాయమ్మపై ఘనవిజయం సాధించారు.
మైలవరం (ఎన్టీఆర్ జిల్లా): టీడీపీ అభ్యర్థి పుత్త బ్రహ్మం 21,407 ఓట్ల భారీ మెజార్టీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు.
వేంపల్లి (కడప జిల్లా): వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మ 19,203 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.గిద్దలూరు (ప్రకాశం జిల్లా): టీడీపీ అభ్యర్థి చేరెడ్డి శ్రీలక్ష్మి 12,616 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.పల్నాడు జిల్లా క్రోసూరులో 30 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి సాధించిన గెలుపు ఈ ఉపఎన్నికల్లోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఐ ఎల్ పి ఎ 6వ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్

మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 7 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.

హనుమకొండ జిల్లా కేంద్రం 'డి' కన్వెన్షన్ లో ఈ నెల నవంబర్ 14 న జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, మహబూబాబాద్ వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ నాయకులు, ఐ ఎల్ పి ఎ నాయకులతో కలిసి గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి జరగదని, భారత రాజ్యాంగం న్యాయవాదులకు ఉపయోగపడే గ్రంథమే కాదని బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చే స్ఫూర్తిదాయక వాహనమని అలాంటి రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామగ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు.

బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరుగు సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత హై కోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి హాజరవుతున్నారని, గౌరవ అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు వి.బి. నిర్మలా గీతాంబ, ఎం.ఆర్. సునీత లు, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు.

79 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనే అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న



నాయక్, సామాజిక న్యాయం – బహుజనుల ఐక్యత అనే అంశంపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో జడ్జీల నియామకం – లోపాలు అనే అంశంపై ఐ ఎల్ పి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. వీరితో పాటు ఐ ఎల్ పి ఎ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ జె శాంసన్, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి. రామచంద్రం, మెటుపల్లి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ రాజారాం, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, రాష్ట్రీయ ముక్తి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫహీమొద్దీన్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్, ప్రొఫెసర్ వెంకయ్య, ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, ఆదర్శ విద్యా సంస్థ చైర్మన్ బూర విద్యాసాగర్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్,

బ్యాంసెఫ్ నాయకులు ఎ సంతోష్ కుమార్, ఐ ఎల్ పి ఎ నాయకులు తిప్పన డాంగే, తీగల జీవన్ గౌడ్, వి.ఎం. కృష్ణారెడ్డి, గజ్జల వెంకట్ రెడ్డి, అనంత ఆంజనేయులు, భానుప్రియ, చిల్ల రమేష్, టి. దేవిడ్, మహమ్మద్ ముధసిర్ అహ్మద్, వెంకటయ్య ముదిరాజ్ తదితర మేధావులు హాజరవుతారని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర కమిటి సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు విలాసాగరం సురేందర్ గౌడ్, తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వెంకటరత్నం, ఉపాధ్యక్షులు నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి టి. సైదులు, మహబూబాబాద్ బార్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జంగం సిద్ధార్థ, ఐ ఎల్ పి ఎ తొర్రూరు బార్ అధ్యక్షులు వలపు మధుసూదన్, కలవకొలను ప్రవీణ్ రాజు, తొర్రూరు న్యాయవాదులు పల్లవి, నాగరాజు, చంద్రయ్య, మహేష్, ఐలోని, శ్రీధర్, యాకేందర్, రమేష్, మహబూబాబాద్ న్యాయవాదులు ఆరేల్లి శ్రీనివాస్, దర్శనం రామకృష్ణ, బాలాజి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, వాసం ఆనంద్, రాజమణి, మందుల శ్రీనివాస్, హరిబాబు, నర్సంపేట న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, షేక్ రహీమొద్దీన్, దొంతి సాంబయ్య, మోటూరి రవి, రోజ, పండగ శ్రీనివాస్, శివ తదితరులు హాజరయ్యారు.

జలమండలి నిర్లక్ష్యంతో మంచినీరు వృధా..!



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్

కృష్ణా నది మంచినీరు వృధా అవుతున్న దృశ్యం. నీరు లేక అల్లాడుతున్న జనానికి జలమండలి నిర్లక్ష్యంతో రోడ్లపాలవుతున్న మంచినీరు... సహారా ఎస్టేట్ ప్రధాన రోడ్డు నుండి కిందికి తాగే మంచినీరు రోడ్డు పాలవుతుంది. అయినా పట్టించుకోని జలమండలి అధికారులు ఇంత నిర్లక్ష్యంగా నీళ్లను వదిలేస్తున్న జలమండలి.. మోటార్లు పెట్టి మంచినీళ్ల రాంపులను కడుగుతున్నారు. కార్లు కడుగుతున్నారు. ఇండ్లను కడుగుతున్నారని జరిమానాలు వేసే జలమండలి ఇన్ని మంచి నీళ్లు వృధాగా రోడ్ల పాలవుతున్నా, జలమండలి శాఖకు, ఇక్కడ పని చేసే అధికారులకు ఎలాంటి జరిమానాలు వెయ్యాలని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున చర్చతో పాటు విమర్శలు చేస్తున్నారు.

""ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా సంకల్పానికి"" ఆకునూరులో ఆచరణ. యూనిఫామ్‌ల పంపిణీ.



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (7నవంబర్) చేర్యాల: –

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలనే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ఆకునూరు గ్రామంలో... విద్యార్థులకు టై, బెల్టులు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కొమ్ము రవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అయోధ్య ఉపాధ్యాయులు,విద్యార్థులకు వాటిని అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న"" పేద విద్యార్థుల""కు యూనిఫామ్‌లు, టై, బెల్టులు, షూలు అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమానత్వ భావన పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ సదుపాయాలు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, ఉప సర్పంచ్ పల్లవి భాస్కర్ కడారి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమని బాలరాజు, వార్డు సభ్యులు అందె లక్ష్మి, జూపల్లి కార్తీక్, స్వర్గం రాజేష్, ఎండీ.అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల ఠీ సర్వే పనుల కు రైతులు సహకరించాలి



జైపూర్ సెప్టెంబర్ 7 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.

మండలంలోని కాచన పల్లి పరిధిలో చేపడుతున్న భూముల రీ సర్వే పనులను శనివారం మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు పరిశీలించారు. మండలంలో మద్దులపల్లి కాంచనపల్లి లో రెండు గ్రామాలు భూముల రి సర్వేకు ఎంపికయ్యాయని పేర్కొన్నారు మొదటగా కాచినపల్లిలో భూముల రి సర్వే చేపట్టడం జరిగిందన్నారు ఈ సర్వేకు రైతులు కూడా సహకరించాలని హద్దులు చూపెట్టాలని పేర్కొన్నారు

వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి టీజేఏ నిరంతర కృషి----- జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కల్పించాలి. కె. వెంకటరమణ రావుటీజేఏ రాష్ట్ర అధ్యక్షులు .



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజేఏ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లా సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటరమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్. ఘోరి, రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ఖలీల్ సబ్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా...రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటరమణ రావు మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్ష లేకుండా హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్. ఘోరి మాట్లాడుతూ.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరినీ సంఘటితం చేస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గుర్తింపు కార్డులు, ఇతర సౌకర్యాలు అందేలా సంఘం నాయకులు కృషి చేయాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

లిరాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ఖలీల్ సబ్ మాట్లాడుతూ

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, భద్రత, సంక్షేమ పథకాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘానికి బలమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షులు మహ్మద్ సిద్ధిక్ అహ్మద్ మాట్లాడుతూ...లి

సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జిల్లా కమిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు జిల్లా కమిటీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సంఘంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ టీజేఏ బలోపేతానికి సహకరించాలని కోరారు. సమావేశం అనంతరం యూనియన్ సభ్యులకు ఐడెంట్ కార్డులు అందచేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముజహిద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. అశోక్ బాబు, ఎం. మహిపాల్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీ జి. మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. చంద్రారెడ్డి, ఇందూరి కృష్ణ, పి. రాజు, గోవర్ధన్, రామకృష్ణ, ఖలీలుద్దీన్, భాస్కర్, రమేష్, ప్రకాష్, జంగిరి అలీ అహ్మద్, ఎం. డి అక్బర్ అలీ,తదితర జిల్లా కమిటీ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

దీపావళి రోజున -- దీపాలు వెలిగించు ,

దీనజనులను ఆదరించి, ఏదైనా పంచిపెట్టు, అరచేతిలో పటాకులు పట్టుకొని -- విసిరేయకు ఇతరులేవరికీ ఇబ్బంది కలిగించబోకు. 2. లక్ష్మీ బాంబులు, తోక పటాకులు ,సిచ్చు బుడ్లు, రాకెట్ లాంటి వివిధ వాటెన్నింటినో... అగ్నికి అంటించి, మూగజీవులపై వేయబోకు , బజార్లో భయానక వాతావరణం కలిగించబోకు. 3.నోరులేని మూగజీవుల తోకలకు పటాకులు కట్టి , పైశాచికానందం ర(వ)ద్దు , వెకిలి చేష్టలు ఏమాత్రం చేయవద్దు. వాటి శరీరాలు దహిస్తూ... ఉంటే అవి శపిస్తవి. 4.అందుకే ఆలోచించి, ఆచరణలో చూపించు. మన వల్ల మందికి న(క)ష్టం కలగకుండా చూడు. మంచిని కోరుతూ... మహిపై జీవించు. మన అందరి శ్రేయస్సే విశ్వ శ్రేయస్సు, ఉషస్సు. -----రచన:-ఎలికట్టె అయిలయ్య,ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ.హెచ్.ఎస్ నాగపురి, కవి, రచయిత, మండలం:- చేర్యాల, జిల్లా:- సిద్దిపేట. జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్. చేర్యాల. సెల్ నెంబర్:- 9989613096

దాతల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగుడు - వీల్ చైర్ కావాలి



కరీంనగర్ కే న్యూస్ సెప్టెంబర్ 7 కిచులతపల్లె పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లా కిచులతపల్లె గ్రామానికి చెందిన ఇతికాల రాజు అనే యువకుడు పుట్టుకతోనే దివ్యాంగుడు అతనికి 90% శాశ్వత వైకల్యం ఉంది. సెరిబ్రల్ పాల్సీ కారణంగా రెండు చేతులు పనిచేయడం లేదు. నడవలేని పరిస్థితి ప్రస్తుతం కుటుంబం పేదరికంలో ఉండి, అతనికి వీల్ చైర్ కొనలేని పరిస్థితిలో ఉంది. బయటకు వెళ్లాలన్నా, ఆసుపత్రికి వెళ్లాలన్నా ఎంతో ఇబ్బంది పడుతున్నాడు అతనికి ఇప్పుడు అత్యవసరంగా ఒక వీల్ చైర్ కావాలి దయగల దాతలు, సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు ఎవరైనా ముందుకు వచ్చి ఒక వీల్ చైర్ అందించి సహాయం చేయగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు మీరు చేసే చిన్న సహాయం అతని జీవితంలో పెద్ద మార్పు తెస్తుంది సహాయం చేయదలచిన వారు సంప్రదించండి ఫోన్ 97056 51335 గ్రామం కిచులతపల్లె పెగడపల్లి మండలం జగిత్యాల

సివిఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏఐసిటిఇ-వాణి జాతీయ సదస్సు విజయవంతం



తెలుగు కే న్యూస్ (హైదరాబాద్): హైదరాబాద్‌లోని సివిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 6, 7 తేదీలలో రెండు రోజుల పాటు జరిగిన ఏఐసిటిఇ-వాణి (ూా × జ ు జు – ఎ ూా ూా చీ ×) ప్రాయోజిత జాతీయ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. "హెల్త్‌కేర్ అండ్ మెడికల్ సెక్టార్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం" అనే అంశంపై "ఉర్దూ భాషలో హెల్త్‌కేర్ మరియు మెడ్‌టెక్" అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరిగింది.

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ ఇంతియాజ్ హసన్ విచ్చేశారు. సివిఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామమోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో, సిఎస్ఇ హెచ్ఓడి ప్రొఫెసర్ డాక్టర్ ఎ. వాణి వత్సల కన్వీనర్‌గా ఈ వర్క్‌షాప్‌ను పర్యవేక్షించారు.

ఆరోగ్య సంరక్షణ రంగంలో జనరేటివ్ ఏఐ (+వఅవతీఫ్అజవ ూా×), వ్యాధి నిర్ధారణ, పర్సనలైజ్డ్ మెడిసిన్, డేటా ప్రైవసీ వంటి అత్యాధునిక సాంకేతికతలపై ప్రముఖ విద్యా, పారిశ్రామిక రంగాల నిపుణులు ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించిన అనంతరం అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి

డాక్టర్ సుభాష్ చంద్ర – కన్వీనర్

డాక్టర్ .సి .రమేష్ – కో కన్వీనర్ గా వ్యవహరించారు

ఇండ్లు లేని పేద వారికి అందరికీ ""ఇందిరమ్మ ఇండ్లు"" కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది.--మార్కెట్ చైర్మన్"" కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి""



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (7 నవంబర్) చేర్యాల:- "మండలం లోని అర్జునపట్ల గ్రామంలో వార్డ్ సభ్యుడు రాజు యొక్క ""నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం""లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇండ్లు లేని పేద వాళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఎ.యం.సి.చైర్మన్ ప్రశాంత్ రెడ్డి తో పాటు ,వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్, చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజ మల్లేశం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ బందిగ , జిల్లా నాయకులు రాగుల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు వినీత్ బాబు రాజేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లింగంపల్లి శేఖర్, ఉప సర్పంచ్ భూమయ్య గ్రామ అధ్యక్షులు శ్రీశైలం సింగపాక కుమార్ , మనోజ్ నర్సింహులు గౌడ్, కుమార్ తదితరులు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.

చైతన్య భారతి స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు

తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కాస్మోపాలిటీక్ కాలనీ చైతన్య భారతి స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు.దీపావళి అంటే కేవలం దీపాల పండుగ మాత్రమే కాదు... అది అజ్ఞానమనే చీకటిపై, జ్ఞానమనే వెలుగు సాధించిన విజయం. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఇంతటి పవిత్రమైన రోజున మనందరం కలిసి ఈ వేడుకను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు విద్యార్థులలో సృజనాత్మకత సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తూ వివిధ కార్యక్రమాలు చేపట్టారు తక్కువ శబ్దంతో కూడిన కాలుష్య రహిత పండగ ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో చైతన్య భారతి ప్రిన్సిపాల్ అర్. భాస్కర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జి. రమేష్ స్కూల్ టీచర్స్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



నిద్ర లేవగానే కాఫీ తాగొచ్చా?

ప్రతి ఒక్కరి ఉదయం భిన్నంగా ప్రారంభమవుతుంది. కొంతమంది నడక తర్వాత నిమ్మరసం తాగుతారు. మరికొందరు బెడ్‌పైనే కాఫీ కోసం తహతహలాడుతుంటారు. అయితే, నిద్ర లేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మీరు కూడా ఒకరైతే, అలా చేయకుండా ఉండండి. లేచిన ఒక గంట వరకు మనం కాఫీ ఎందుకు తాగకుండా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.నిద్రలేచిన గంటలోపు కాఫీ తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. దీనికి కొన్ని కారణాలున్నాయి. నిద్ర లేవగానే కాఫీ తాగితే చురుగ్గా ఉండేందుకు దోహదపడుతుందని భావిస్తుంటారు. కానీ నిజం అందుకు విరుద్ధంగా ఉంది. పగటిపూట మన మెదడు అడెనోసిన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తుందని, అది నిద్రపోయేలా చేస్తుందని నిపుణులు అంటున్నారు. మనం ఎక్కువసేపు మెలకువగా ఉన్నప్పుడు మెదడులో అడెనోసిన్ తయారవుతుంది. దీని వల్ల మనకు నిద్ర రావడం మొదలవుతుంది. కానీ మనం కెఫీన్ తీసుకున్న వెంటనే అది అడెనోసిన్ రిసెప్టర్లను అడ్డుకుంటుంది. ఇది మిమ్మల్ని అప్రమత్తంగా ఉంచుతుంది. మేల్కొలపడానికి సహాయపడుతుంది. మీరు ఎప్పుడైనా కాఫీ తాగిన తర్వాత కూడా నిద్రతో ఇబ్బంది పడవలసి వస్తే, దానికి కారణం ఇదే. అదే సమయంలో కాఫీ తాగడానికి సరైన సమయం వచ్చినప్పుడు, మీరు నిద్రపోయిన తర్వాత, లేచిన తర్వాత కనీసం ఒక గంట వేచి ఉండాలి. ఆ తర్వాతే కాఫీ తాగాలి. వాస్తవానికి వ్యక్తిని మెలకువగా ఉంచే కార్టిసాల్ స్థాయి తగ్గడం ప్రారంభమవుతుంది. మీరు నిజంగా కాఫీ ప్రయోజనాన్ని పొందాలనుకుంటే, మీరు నిద్రలేచిన తర్వాత ఒక గంట వేచి ఉండాలి. మనం మేల్కొన్నప్పుడు మన కార్టిసాల్ స్థాయి గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఒత్తిడితో సంబంధం ఉన్న కార్టిసాల్ అప్రమత్తంగా ఉండే సామర్థ్యాన్ని పెంచుతుంది. కాబట్టి మీ కార్టిసాల్ స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు మీరు కెఫిన్ తీసుకుంటే, అది కూడా దానికి వ్యతిరేకంగా పని చేస్తుంది. కాబట్టి మీరు ఒక గంట వేచి ఉండటం మంచిది.

మైదా పిండి ఎక్కువగా తింటున్నారా..?

ప్రస్తుత రోజుల్లో మైదాపిండి వాడకం విపరీతంగా పెరిగిపోయింది. మార్కెట్లో దొరికే చాలా రకాల ఆహార పదార్థాలలో మైదాపిండిని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. బిస్కెట్లు, బ్రెడ్డు, పఫ్‌లు, రోల్స్, పిజ్జా, బర్గర్, మంచూరియా, సమోసా ఇలా ఏది చూసినా మైదాతోనే తయారు చేస్తుంటారు. గోధుమ పిండి కి బదులుగా మైదాపిండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.. ముఖ్యంగా హోటల్స్ రెస్టారెంట్లు ఉపయోగించే చపాతీ, పూరి లలో కూడా ఈ మైదాపిండిని ఉపయోగిస్తున్నారు. మైదాలో ఎలాంటి పోషకాలు ఉండవు. కేలరీలు ఎక్కువగా ఉంటాయి. గోధుమ పిండిలో ఫైబర్, విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. రిఫైన్ చేసిన పిండిలో ఈ పోషకాలు ఉండవు, ఫైబర్ కంటెంట్ కూడా సున్నా ఉంటుంది. మైదాతో తయారు చేసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. మరి మైదా పిండి ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మైదాపిండి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉంచదు. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది. మీరు ఆహారం ఎక్కువగా తినేలా ప్రోత్సహిస్తుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇది ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. దీని కారణంగా బరువు కూడా పెరుగుతారు. ఊబకాయానికి కూడా దారితీస్తుంది. మైదా పిండిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.? మైదాలో అలోక్సాన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి డయాబెటిస్‌ను ప్రేరేపిస్తుంది. మైదా గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను ఎక్కువగా విడుదల చేస్తుంది. ఇన్సులిన్‌ను మరింత పెంచుతుంది. మైదాని ఎక్కువగా తీసుకుంటే డయాబెటిస్ బారిన పడే అవకాశాలున్నాయి. శరీరంలో షుగరు లెవల్స్‌ని మైదా అమాంతంగా పెంచేస్తుంది. మైదాను గట్ జిగురు అని పిలుస్తుంటారు. దీనిలో ఫైబర్ కంటెంట్ ఉండదు. ఇది జీర్ణవ్యవస్థను నెమ్మదిస్తుంది. మైదా ఎక్కువగా తినేవారు ఒత్తిడి, మలబద్ధకం వంటి సమస్యలను దారితీస్తుంది. మైదా ఎక్కువగా తీసుకోవడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది.

పచ్చిమిర్చి ఆరోగ్య ప్రయోజనాలు..

మాములుగా ప్రతి ఒక్కరి కిచెన్ లో పచ్చిమిర్చి అన్నది తప్పనిసరిగా ఉంటుంది. పచ్చిమిర్చిని చాలా రకాల వంటల్లో ఉపయోగిస్తూ ఉంటారు. పచ్చిమిర్చి వేయకపోతే చాలా రకాల వంటలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పవచ్చు. పచ్చిమిర్చి వంటలకు కారాన్ని ఇవ్వడమే కాకుండా మంచి రుచిని కూడా ఇస్తాయి. పచ్చిమిర్చిలోని క్యాప్సైసిన్ అనే రసాయనం కారణంగా అది కారంగా ఉంటుంది. క్యాప్సైసిన్ దానికి మెరిసే ఆకుపచ్చ రంగు కూడా ఇస్తుంది. పచ్చిమిర్చి ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, జింక్, సోడియం, మాంగనీస్, విటమిన్ సి, బి1, బి2, బి3, బి6, బి5, విటమిన్ ఏ, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చిమిర్చి వల్ల ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి మిరపకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పచ్చిమిర్చిలో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినాల్స్, ప్రోయాంతో సైనిడిన్స్ వంటి రసాయనాలు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. ఆక్సికరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ డిఎన్ఏ దెబ్బతినడానికి, జన్యు నిర్మాణాన్ని మార్చడానికి, గుండె జబ్బులు, కొన్ని క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ప్రమాదాన్ని పెంచుతాయి. పచ్చి మిరపకాయ మీ వంటల్లో చేర్చుకుంటే ఈ దీర్ఘకాలిక సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. పచ్చి మిరపకాయలలో పుష్కలంగా ఉండే క్యాప్సైసిన్ అనే రసాయనం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.క్యాప్సైసిన్ ఇన్సులిన్ స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఐరన్ లోపం కారణంగా రక్తహీనత తలెత్తుతుంది. పచ్చి మిరపకాయల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. పచ్చిమిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఐరన్ శోషణను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పచ్చిమిర్చి లోని బయోయాక్టివ్ సమ్మేళనాలు అధిక యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. పచ్చిమిర్చిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులను కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌ల పెరుగుదల నిరోధిస్తుంది. పచ్చి మిర్చిలో విటమిన్ సి, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. విటమిన్ ఈ వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. పచ్చిమిర్చిలోని యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు చర్మానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇంకా పచ్చిమిర్చిలోని యాంటీ మైక్రోబయల్ గుణాలు చర్మాన్ని మొటిమలు, చర్మ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. పచ్చి మిర్చిలో ఉండే క్యాప్సైసిన్ అనే క్రియాశీల సమ్మేళనం జీవక్రియను పెంచుతుంది.

పేల సమస్య ఉండకూడదంటే

స్కూల్ కి వెళ్ళే పిల్లల్లో పేల సమస్య చాలా ఎక్కువగా ఉంటుంది. పేలు వచ్చాయంటే ఒక పట్టానా వదలవు. ఎన్నో ప్రయత్నాలు చేసిన తలలో పేలు వదలవు.పేలను వదిలించుకోవటానికి ఇంటి చిట్కాలు చాలా బాగా సహాయపడతాయి. కెమికల్స్ ఉన్న ప్రొడక్ట్స్ వాడవలసిన అవసరం లేదు.తలలో పేలు ఈలు ఉన్నాయంటే విపరీతమైన దురద వస్తుంది. అలాగే చాలా చికాకుగా ఉంటుంది. పేలను తగ్గించటానికి ఒక మంచి చిట్కా తెలుసుకుందాం. ఈ చిట్కా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. పేల సమస్యను తగ్గించడానికి వేప నూనె చాలా బాగా సహాయపడుతుంది. వేప నూనెను పురాతన కాలం నుండి జుట్టు సంరక్షణలో వాడుతున్నారు.వేప నూనెను కొంచెం తీసుకుని తలకు బాగా పట్టించి ఒక పది నిమిషాల తర్వాత దువ్వెనతో దువ్వితే పేలు అన్ని చనిపోయి రాలిపోతాయి. ఆ తర్వాత షాంపూ లేదా కుంకుడు కాయతో తల రుద్దుకుంటే సరిపోతుంది. వేప నూనెలో నింబిడిన్ అనే క్రియాశీల పదార్థం ఉండటం అలాగే యాంటీ ఫంగల్ లక్షణాలు ఉండటం వలన చుండ్రు వంటి సమస్యలు లేకుండా చేస్తుంది. జుట్టు సంరక్షణకు అవసరమైన పోషకాలు ఎన్నో ఉంటాయి. వేపనూనె మార్కెట్లో లభ్యమవుతుంది లేదా మనం ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. వేప నూనె జుట్టుకు కండీషనర్ వలె పనిచేస్తుంది. జుట్టు రాలకుండా జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి కూడా సహాయపడుతుంది. జుట్టు సమస్యలకు వేప నూనె మంచి పరిష్కారం అని చెప్పవచ్చు. వేప నూనెను మూడు రోజులు రాస్తే పేల సమస్య, చుండ్రు సమస్య తగ్గటమే కాకుండా జుట్టు రాలే సమస్య కూడా తగ్గిపోతుంది. వేపలో ఉండే విటమిన్ %జు%, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల పునరుత్పత్తిలో సహాయపడి ఆరోగ్యకరమైన స్కాల్ప్ ను ప్రోత్సహిస్తుంది.

మొండి దగ్గును పోగొట్టుకోండిలా..!

వర్షాకాలం మొదలైంది అంటే చాలు పిల్లల్లోను,పెద్దల్లోను జలుబు,దగ్గు సర్వ సాధారణంగా వస్తూనే ఉంటాయి. కానీ కొంతమందిలో దగ్గు వచ్చిందంటే మాత్రం నెలల తరబడి అలాగే ఉండిపోతూ ఉంటుంది.అలాంటి దగ్గు దగ్గి,దగ్గి చాతినొప్పి వచ్చిన సందర్భాలు కూడా ఉంటాయి.ఇలాంటి మొండి దగ్గును పోగొట్టుకోవడానికి వంటింట్లో దొరికే కొన్ని ఆహార

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

-- సీఎంసీ కమిషనర్ జి. సృజన



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్ .. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కులను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ జి. సృజన తెలిపారు. శనివారం రోజు సీఎంసీ ప్రధాన కార్యాలయం లో కమిషనర్ విలేఖరుల తో మాట్లాడుతూ సీఎంసీ పరిధిలో మొత్తం 770 కాలి స్థలాలు ఉన్నాయని, అవి కబ్జా కాకుండా 300 స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించామని, ఇంకా 470 స్థలాలకు గోడలు కట్టాల్సి ఉందని, వాటిని పార్కులుగా మారుస్తామన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, సీనియర్ సిటిజన్లకు విశ్రాంతి సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇటీవల పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించిన ఆమె, పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పర్క్ ఫ్రమ్ పార్క్ కార్యక్రమానికి శ్రీకారం

పార్కుల్లో వాకింగ్ ట్రైం అయిపోయాక కాలిగా ఉంచ కుండా సాఫ్ట్వేర్ నిపుణుల కోసం చైర్లు, బెంచీలు ఏర్పాటు చేసి వై ఫై సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఇది సక్సెస్ అయితే అన్ని డివిజన్లలో అమలుచేస్తామన్నారు.పార్కుల నిర్వహణ ఖర్చుల కోసం నామా మాత్రపు రుసుం వసూలు చేస్తామన్నారు.

అభివృద్ధి పనులు పూర్తయిన చోట బోర్డులు ఏర్పాటు చేస్తాం

పారదర్శకత కోసం పెద్దవైనా, చిన్నవైనా సరే అభివృద్ధి పనులు పూర్తయిన చోట అవి చేసిన కాంట్రాక్టర్ చేత వాటి నాణ్యత ను తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేస్తామని, వాటిపై పనుల విలువ, అధికారి పేరు తో పాటు ప్రజలు ఫిర్యాదు చేయడం కోసం క్యూ ఆర్ కోడ్ ను పెడతామన్నారు.

రీ సైక్లింగ్ ప్లాస్టిక్ తో బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేసి,చెత్తను కూడా రీ సైక్లింగ్ చేస్తామన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని సృష్టిలో పెట్టుకొని మొక్కలకు, నిర్మాణాలకు ఇతర అవసరాలకు రీ సైక్లింగ్ వాటర్ నేఉపయోగించాలని బిల్డర్లకు హెచ్చరించాని, తాము కూడా అవే వాటర్ ను వాడుతున్నామన్నారు. పార్కులోను, బోర్లు ఉన్న చోట నీటి సంపులను నిర్మిస్తామన్నారు. ప్రతీ నిర్మాణ ప్రదేశంలో ఇంకుడు గుంతలు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చికెన్ వేస్టేజీలను సేకరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విద్యార్థుల భాగస్వామ్యం..

సీఎంసీ పట్టణ ప్రణాళికలో విద్యార్థుల భాగస్వామ్యం

పట్టణ అభివృద్ధి ప్రణాళికలో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ‘చైల్డ్ ఫ్రెండ్లీ సీఎంసీ’ కార్యక్రమాన్ని చేపడుతోందనీ. యునిసెఫ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు, యువత పాఠశాలల పిల్లలతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలు, అవసరాలు, సూచనలను తెలుసుకోనున్నట్లు తెలిపారు.

సీఎంసీ పరిధిలోని 76 వార్డులకు కనీసం 152 మంది రిసోర్స్ పర్సన్లను గుర్తించి, పిల్లల అభిప్రాయాలను పట్టణ ప్రణాళికలో భాగస్వామ్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 20 నుంచి 23 వరకు ‘లిజనింగ్ టు చిల్డ్రన్’ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. పిల్లలకు అనుకూలమైన, సురక్షితమైన నగర నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు ప్రత్యేక చర్యలు.....

సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి పోలీసులు, వేరే దేశాల ప్రతినిధుల సలహాలు తీసుకొని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జంక్షన్ ల వద్ద వన్ వే రూప్ లను నిర్మిస్తామని తెలిపారు.

కొబ్బరి బోండాల ను సేకరించి వాటి తో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి వాటిని ఏ విధంగా వినియోగించే విషయాన్ని ఆలోచిస్తున్నామన్నారు.

రైటింగ్ విషయంలో సీఎంసీ కి ఏ ప్లస్ గ్రేడింగ్ రావడం చాలా సంతోమని, దీన్ని ఇలాగే కొనసాగించేలా తమ సిబ్బందికి సూచిస్తామని తెలిపారు.

యూనివర్సల్ స్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 7 తెలుగు కే న్యూస్ పాలకుర్తి, ఆంధ్రప్రభ: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను పురస్కరించుకొని పాలకుర్తి మండలం యూనివర్సల్ స్కూల్‌లో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగిస్తూ పాఠశాల ప్రాంగణంలో పండుగ శోభను నింపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు దీపావళి పండుగ విశిష్టత, ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. పాఠశాల ప్రాంగణంలో అందమైన రంగవల్లులు తీర్చిదిద్ది, దీపాలతో అలంకరించారు. చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. కరస్పాండెంట్ ఇస్మాయిల్ మాట్లాడుతూ దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపుకోవడమే పండుగ అంతరార్థమని వివరించారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాలని సూచించారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ శ్రీగిరి రంగారావు

50 కిలోల బియ్యం అందజేసి కుటుంబానికి భరోసా



తెలుగు కే న్యూస్ నవంబర్ 7కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, వచ్చునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉప్పులేటి లచ్చవ్వ కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీగిరి రంగారావు పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, 50 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీగిరి రంగారావు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధిత కుటుంబానికి తన వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాసన్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పులేటి అనిల్, గ్రామ ఉపసర్పంచ్ తోటపల్లి మనోహర్, వార్డు సభ్యులు శంకర్, మాజీ ఉపసర్పంచ్‌లు వడ్డె లక్ష్మారెడ్డి, అండె రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు వడ్లకొండరామచంద్రం, వడ్లకొండ శివశంకరయ్య, అందే శివనాస్, శ్రీగిరి సత్యయ్య, ఉప్పులేటి సదానందం, కొత్తగట్టు రాజమల్లు, అజార్, క్రీసు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకి ప్రసాద్స్ ఫౌండేషన్ దీపావళి శుభాకాంక్షలు..





శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలకి, అధికారులకి, ప్రజా ప్రతినిధులకి, పాత్రికేయుల కి ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ సామాజిక సేవా గేమ్ చెంజర్ 2026 అవార్డు పురస్కార గ్రహీత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్, దోనెపూడి రమాదేవి దంపతులు శేరిలింగంపల్లి ప్రజలకి దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ అందరికీ లక్ష్మీ దేవికృపా కటాక్షముల కలిగి ఆర్థిక అభివృద్ధి చెందాలని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు ఈ సందర్భంగా అభిలషించారు.

బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు .. మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. హాపీజ్ పేట్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా బోయిని అనూష మహేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలను మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ తెలియజేశారు. ఈ భేటీ సందర్భంగా పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని, స్నేహపూర్వక వాతావరణంలో కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమవుతూ పరస్పర గౌరవం, స్నేహభావం మరియు ఆత్మీయ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వడంఅభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, దేవేందర్ దాస్, అఖిల్ యాదవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

విజయవంతంగా మూడు రోజుల శిక్షణను పూర్తి చేసిన మంచిర్యాల జిల్లా ఎంపీడీవో లు మరియు ఎంపీవోలు



జైపూర్ సెప్టెంబర్ 7 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ లో థీమెటిక్ ఏరియా సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ 9 థీమ్స్ తేది:-05.11.2026 నుండి 07.11.2026 రోజులలో ూు 3 రోజుల శిక్షణలో భాగంగా లో భాగంగా తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ రాజేంద్రనగర్ హైదరాబాదులో మంచిర్యాల జిల్లా నుంచి ఎంపీడీవో జైపూర్ శ్రీపతి బాపురావు గారు, భీమరం ఎంపిడిఓ వీణ, ఎంపీఓ కానిపేట సర్పర్ అలీ గారు, ఎంపీఓ లక్షెట్టిపేట అనిల్ కుమార్ గారు శిక్షణలో పాల్గొనడం జరిగినది. ఈ శిక్షణలో గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా 9 థీమ్ లలో సమగ్ర సుస్థిర అభివృద్ధి కొరకు ప్రణాళికలు ఏ విధంగా తయారు చేయాలో చెప్పడం జరిగినది తెలిపారు.

ఈరోజు వేల గ్రామంలో వెల్లల గ్రామ సర్పంచ్ డేగ స్వప్న నగేష్ పటేల్ ఆధ్వర్యంలో,



జైపూర్ సెప్టెంబర్ 7 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.లిమిసాల కిష్టయ్య ఆర్గనైజర్ అధ్యక్షాతన లిలిఎడ్ల పరుగు పందెం లిలిఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా

1. జాడి కిట్టు (గోపాలరావు పేట)1ర్ జూతీఅఎవ
2. రెడ్డి అభయదేవ్ (మందమరి)2అ జూతీఅఎవ
3. మోత్కూరు శ్రీనివాస్ పటేల్ (మంచిర్యాల)3తీ జూతీఅఎవ

గెలుపొందడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సుందిల్లా రాజలింగు, వార్డ్ సభ్యులు. గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హైదరాబాదులో నీటి కష్టాలు!

అడుగంటిన భూగర్భ జలాలు! నీటిని ఒడిసి పట్టని ప్రభుత్వం!



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్: హైదరాబాద్ మహానగరంలో రోజురోజుకు భూగర్భ జలాలు అడుగగంటుతున్న కారణంగా ఈ మహానగరంలో నీటి కష్టాలు తారస్థాయికి చేరాయి హైదరాబాదులోని చాలా ప్రాంతాలలో నీటి కొరత తీవ్ర సమస్యగా మారుతుంది బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో ప్రజలు హాస్టల్ నిర్వాహకులు ప్రవేట్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు ట్యాంకర్ల కొరత వల్ల సరిపడా నీరు అందడం లేదు ఉదయాన్నే నీళ్లు రాకపోవడం వల్ల ఉద్యోగస్తులు విద్యార్థులు స్నానాలు చేయకుండానే అఫిసులకు కళాశాలలకు వెళ్లే పరిస్థితి నెలకొంది ఇంకా కొన్ని రోజులైతే తాగడానికి చుక్క నీరు దొరికే పరిస్థితి లేదు కొన్ని హాస్టల్ మరియు విద్యా సంస్థలు కొన్ని రోజుల వరకు మూసి వేసే పరిస్థితి నెలకొంది విద్యార్థులు తమ సొంత ఊర్లకు వెళ్ళిపోతున్నారు హైదరాబాద్ మహానగరం అభివృద్ధిలో నెంబర్ వన్ అని చెప్తూ ఉన్నారు కానీ వాస్తవానికి నీరు దొరికే పరిస్థితి లేదు అని ప్రభుత్వం ఏం చేస్తుంది అని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నగరంలో పెరుగుతున్న నేటి అవసరాలు టాంకర్ల సమస్యను పరిష్కరించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటీ వాటర్ సప్లై మరియసివరేజ్ బోర్డు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ వి చర్యలు వేగవంతం చేస్తూ తాగునీటి ఎద్దడిని తగ్గించేందుకు క్యూరింగ్ కార్ వాషింగ్ మరియు మొక్కలకు నీరు పోయడం వంటి శుద్ధిచేసిన మురుగునీటిని వాడుకోవాలని పలువురు అధికారులు కోరుతున్నారు నీటి బొట్టును పొదుపుగా వాడుకున్నట్లయితే నీటి సమస్యలు కొంత మేరకు అధిగమించిన వాళ్లు అవుతాము

ప్రభుత్వ విఫలం

గోదావరి కృష్ణా నదుల నుండి వందల టిఎంసిల నీటిని దిగువకు వదిలేయడం ఈ నీటిని వడిసి పట్టి ప్రాజెక్టులకు మళ్లించినట్లయితే ఈ సమస్యను అధిగమించిన వాళ్ళం అయ్యేవాళ్ళం కానీ సక్రమంగా ఈ నీటిని ప్రభుత్వం ఒడిసిపెట్టలేకపోయింది

గత ఏడాది అక్టోబర్లో కేవలం 80000 నుండి 87 వేల ప్రభుత్వపరంగా వాటర్ ట్యాంక్ లో బుకింగ్ జరగదా ఈ ఏడాది అక్టోబర్లో ఏకంగా రెండు లక్షల పైగా నీటి ట్యాంకర్ల బుకింగ్ జరిగాయి దీనిని బట్టి పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు

ఒకవైపు ప్రవేటు ట్యాంకర్లపై ప్రభుత్వం కొన్ని అంక్షలు పెట్టడం ద్వారా ప్రైవేట్ ట్యాంకర్ల యాజమాన్యాలు సమ్మె చేయడం దీని ద్వారా గేటెడ్ కమ్యూనిటీలు అపార్ట్మెంట్లో హాస్టల్లో నీ టి సరఫరా నిలిచిపోవడం ద్వారా ప్రజలు విద్యార్థులు చాలా అవస్థలు పడడం

గత ప్రభుత్వం:

వర్షపు నీరు వృధాగా పోకుండా హైదరాబాద్ మహానగరంలో ఇంకుడు గుంతలు ద్వారా భూమిలోకి నీరు బగర్భంలోకి మళ్లించడం వల్ల భూగర్భ జలమట్టం పెరగడం ద్వారా బోరులలో నీరు చేరడం ఆనాడు కెసిఆర్ కట్టడం ద్వారా ఈ శివరేజ్ ప్లాంట్లు ద్వారా మురుగునీరు శుద్ధి చేసి వ్యవసాయానికి పరిశ్రమలలో వాడడానికి హైదరాబాదులోని మొక్కలకు ఈ భూగర్భ జలాలు కలుస్తాం కాకుండా ఈ సివరేజ్ ప్లాంట్లు ఎంతగానో దోహద పడ్డాయి ఈ ప్రాజెక్ట్ దండుగ అని చెప్పిన కాంగ్రెస్ ఈనాడు ఆ ఎస్టీపీల మీదనే ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా ప్రభుత్వం ముందు చూపుగా ఆలోచించి అడుగులు వేసి ఈ హైదరాబాద్ మహా నగరాన్ని కాపాడాల్సిన అవసరం ఉన్నది

కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి: మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ / నవంబర్ 7 / తెలుగు ఏ న్యూస్ (జిల్లా ప్రతినిధి. లక్ష్మణచందా మండలం కంజర్ గ్రామ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కార విషయంపై లక్ష్మణచందా తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భూ సమస్యల దరఖాస్తుల సంఖ్య, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి వివరాలు కచ్చితంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల వివరాలన్నీ పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు.

మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి:

మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి వచ్చే దరఖాస్తులన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అవసరమైతే దరఖాస్తులను పై స్థాయికి పంపాలని తెలిపారు. మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియను సమీక్షించారు. భూముల రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట మాధవ రావు, ఆర్డీవో దేవీదాస్, తహసీల్దార్ సరిత, ఎంపిడివో వనజ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సానిపాయ జనసేన అభ్యర్థి భోనం వసంత ఘన విజయం అభినంధించిన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ



రాజంపేట తెలుగు కే న్యూస్, నవంబర్ 7: రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని సానిపాయ జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన భోనం వసంత విజయం సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ భోనం వసంత, ఆమె భర్త, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ల వెంకటేష్‌లను అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ దేరంగుల శ్రీకాంత్, ఎంపీటీసీ అవ్వారు రవిశంకర్, ఒంటిమిట్ట సింగిల్ విండో చైర్మన్ మాడా జయకృష్ణ, జనసేన నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కె.ఎస్. నరసింహ, కొరముట్ల హరి, సునీల్, కొట్టే శ్రీహరి, చలపాటి చంద్ర, గంగయ్య, ఓబులయ్య, బాబీ తదితరులు పాల్గొని భోనం వసంతకు అభినందనలు తెలిపారు.

వెంకటాపూర్ గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గంతెలుగు ఖ24 న్యూస్ -- ప్రతినిధి, కాసిపేట కాసిపేట మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంద్రం శంకర్, ఉపసర్పంచ్ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి సునీత, కారోబార్ శంకర్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

మాదాపూర్ గ్రామ పాఠశాలలో ప్రభుత్వ అల్పాహార పథకం (టిఫిన్)ప్రారంభించిన... సర్పంచ్ మాధరి శ్రీనివాస్



తెలుగు కేన్యూస్ నవంబర్ 07 మాదాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని శనివారం, ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, కళ్లెం అనిత పాలకవర్గ సభ్యులు నౌండ్ల రామచంద్రం, భూపెల్లి రమేష్,మాడుగుల కరుణాకర్ రెడ్డి,అమ్మ ఆదర్శ ఫాఠశాల చైర్మన్ నూనె అంజలి నాయకులు ఆంజనేయులు, తిరుపతి రెడ్డి , మల్లారెడ్డి, శ్రీనివాస్ .ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

టక్కోలులో స్వతంత్ర అభ్యర్థి.. పొన్నవోలులో టీడీపీ అభ్యర్థి విజయం

రెండు ఎంపీటీసీ స్థానాల్లో భారీ మెజారిటీతో గెలుపు..



సిద్ధవటం తెలుగు కే న్యూస్, నవంబర్ 7సిద్ధవటం మండలంలోని టక్కోలు, పొన్నవోలు ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టక్కోలులో స్వతంత్ర అభ్యర్థి సింగం పద్మావతి, పొన్నవోలులో టీడీపీ అభ్యర్థి జ్యోతి శివారెడ్డి ఘన విజయం సాధించారు. శనివారం కడపలోని మాంట్‌ఫోర్ట్ పాఠశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో టక్కోలు ఎంపీటీసీగా సింగం పద్మావతి 2,156 ఓట్ల భారీ మెజారిటీతో, పొన్నవోలు ఎంపీటీసీగా జ్యోతి శివారెడ్డి 1,014 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. టక్కోలు ఎంపీటీసీ స్థానానికి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు సింగం పద్మావతి, బత్తెన విజయలక్ష్మి పోటీ చేశారు. ఆసక్తికరంగా సాగిన ఈ ఎన్నికల్లో మొత్తం 3,745 ఓట్లకు గాను 2,661 ఓట్లు పోలయ్యాయి. కౌంటింగ్‌లో సింగం పద్మావతికి 2,357 ఓట్లు, బత్తెన విజయలక్ష్మికి 201 ఓట్లు లభించాయి. నోటాకు 60 ఓట్లు పడగా, 43 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. దీంతో సింగం పద్మావతి 2,156 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి సింగం పద్మావతి సిద్ధవటం మండల వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి సతీమణి కావడం విశేషం. ఆమె విజయం సాధించడంతో వైసీపీ శ్రేణులు అభినందనలు తెలిపాయి. పొన్నవోలు ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున జ్యోతి శివారెడ్డి, వైసీపీ తరఫున సౌరెడ్డి విజయలక్ష్మి పోటీ చేశారు. మొత్తం 2,693 ఓట్లకు గాను 1,196 ఓట్లు పోలయ్యాయి. ఇందులో టీడీపీ అభ్యర్థి జ్యోతి శివారెడ్డికి 1,100 ఓట్లు, వైసీపీ అభ్యర్థి సౌరెడ్డి విజయలక్ష్మికి 86 ఓట్లు లభించాయి. నోటాకు 6 ఓట్లు పడగా, 4 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. దీంతో జ్యోతి శివారెడ్డి 1,014 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని రెండు ఎంపీటీసీ స్థానాల్లోనూ భారీ మెజారిటీతో అభ్యర్థులు విజయం సాధించడంతో ఆయా వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

మోసం చేసిన నష్టపరిహారం పొందిన వారిపై చర్యలు తిసుకొని. నిజమైన అర్హులకు న్యాయం చెయ్యాలి



కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ లో నష్టపరిహారం పేరుతొ లబ్ధి పొందడం కోసం కొంత మంది కాటపేట శివారు సర్వే నంబర్ 146,147 లో ఇతర ప్రాంతంలో ఉన్న భూముల పట్టాలు మరియు నకిలి పట్టాలు తెచ్చి ఖఖ రాజ లో ఓపెన్ కాస్ట్ లో తమ భూములు పోయినట్టు చూపించి భారీగా నష్ట పరిహారం పొంది,మళ్ళీ అదే భూములను సాగు చేసుకోవడం జరుగుతుంది. దీనివలన నిజమైన అర్హులకు అన్యాయం జరిగి నష్టపరిహారం రాకుండా పోయింది. భూములు లేకుండా చేశారు.

ప్రభుత్వాన్ని, అధికారులను తప్పుదోవ్వా పట్టించి అర్హులకు నష్టం చేసి ప్రభుత్వ ధనాన్ని లూటి చేసినవారి మీద తగిన చర్యలు తీసుకోవాలని, అసలైన బాధితులకు న్యాయం చెయ్యాలని తహసిల్దార్ గార్కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది...

ఈ కార్యక్రమంలో ఖఖఅ(ఘఎ) జిల్లా కార్యదర్శి సంకే రవి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్,మాజీ ఎంపీటీసీ బూట్ల వెంకటలక్ష్మి,ఇస్లావత్ రాజేశం తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో ఎదురు దెబ్బ



తెలుగు కె న్యూస్ ఎల్బీనగర్ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు షిప్ గోట్ డేవలప్మెంట్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్‌ను అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేయించిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో ఎదురుదెబ్బ రిమాండ్ రిజెక్ట్ చేసి బాలరాజు యాదవ్ ను విడుదల చేయాలని ఆదేశించిన జడ్జి.మరోసారి స్ఫూర్తిదాయకమైన న్యాయపోరాటం చేసి అక్రమ కేసు మీద గెలిచిన బీఆర్ఎస్ లీగల్ సెల్. ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టినా.. ప్రజల తరఫున మా పోరాటం ఆగదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు మత్స్యగిరి



తెలుగు కే న్యూస్ ఎల్ బి నగర్ వసంత్ విహార్ ఎంటర్ ప్రైసస్ అధినేత ప్రశాంత్ కుమార్ ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మత్స్యగిరి మాట్లాడుతూ ఈ దీపావళి సందర్భంగా ప్రతి ఇంటిలో భగవంతుడు వెలుగులు పంచాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు

నూతన మూన్ ఫ్యామిలీ రెస్టారెంట్



మండి దాబా హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, హోటల్‌ను ప్రారంభించిన బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ దుర్గం చిన్నయ్య గారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, 12వ, వార్డు కౌన్సిలర్ ధారావత్ తిరుమల వాసు, సీనియర్ నాయకులు సుందర్ రావు, కలిం, తదితరులు పాల్గొన్నారు

గుడిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ..



మంచిర్యాల జిల్లా గుడిపేట పెట్రోల్ బంకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని లారీ బలంగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది? మృతులు ఎవరనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

జనసేన పార్టీ కి బిగ్ షాక్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు ఈ ఫలితాలు షాక్ ఇచ్చాయి. సీతానగరం జడ్పీటీసీ స్థానం నుంచి తన భార్య వెంకటలక్ష్మిని జనసేన అభ్యర్థిగా బరిలోకి దించినప్పటికీ, ఓటర్లు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదు. ఎన్నికల ప్రచారంలో స్థానికంగా గెలుపుపై ఆశలు పెట్టుకున్న జనసేన నాయకత్వానికి ఫలితాలు నిరాశ కలిగించాయి. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యే కుటుంబానికి చెందిన అభ్యర్థి ఓటమి పాలవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.మ్యాప్‌లు చూడండి

2,600 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి విజయం

సీతానగరం జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కరుటూరి శ్రీహరిబాబు ఘన విజయం సాధించారు. జనసేన అభ్యర్థి వెంకటలక్ష్మిపై ఆయన ఏకంగా 2,600 ఓట్ల మెజార్టీని సాధించి తన ఆధిక్యాన్ని చాటుకున్నారు. ఇదే సమయంలో సీతానగరం మండలంలోని 20 ఎంపీటీసీ స్థానాల్లోనూ మెజార్టీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకోవడం ఆ పార్టీకి మరింత బలాన్ని ఇచ్చింది. ఒకవైపు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సొంత రాజకీయ ప్రాబల్యానికి ఈ ఫలితాలు సవాలుగా నిలవగా, మరోవైపు మండలంలో వైసీపీ తన పట్టును నిరూపించుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాజానగరం నియోజకవర్గ రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.